క్లుప్తంగా

పుస్తె మెట్టెలు అందజేత



పుస్తె మెట్టెలు, పట్టుచీర అందిస్తున్న నాయకులు

తంగళ్లపల్లి: మండలంలోని చిన్నలింగాపూర్ గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన కాసర్ల మనస్విని వివాహానికి గురువారం శ్రీనివాస్ చారిటెబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు లగిశెట్టి శ్రీనివాస్ ఆధ్వర్యంలో పుస్తె మెట్టెలు, పట్టు చీర, గాజులు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ బైరినేని రాము, ట్రస్టు సభ్యులు పోగుల రాము, గుండెల్లి వేణు, చొప్పదండి అంజన్న, మురళి గౌడ్, కిరణ్ పాల్గొన్నారు.

ఏకలవ్య భవన నిర్మాణానికి భూమిపూజ



పనులను ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్లఅర్బన్: సిరిసిల్ల మున్సిపల్ పరిధి చంద్రంపేటలో ఏకలవ్య భవన నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ గురువారం భూమిపూజ చేశారు. ఏకలవ్య యువజన సంఘం కోరిక మేరకు అన్ని వసతులతో రూ.20 లక్షలతో ఈ భవనాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు చీటి నర్సింగారావు, మున్సిపల్ వైస్‌చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ రాజిరెడ్డి, బీఆర్‌ఎస్ నాయకులు జిందం చక్రపాణి, శ్రీనివాస్‌గౌడ్, సంఘం నాయకులు పాల్గొన్నారు.

గాంధీలది త్యాగాల కుటుంబం



మాట్లాడుతున్న కేకే మహేందర్‌రెడ్డి

ఎల్లారెడ్డిపేట: దేశం కోసం ప్రాణాలు అర్పించడమే కాకుండా ఒత్తిడిలతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన గాంధీలది త్యాగాల కుటుంబమని కాంగ్రెస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్‌చార్జి కేకే మహేందర్‌రెడ్డి కొనియాడారు. ఎల్లారెడ్డిపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. సోనియా గాంధీ కుటుంబాన్ని విమర్శించే స్థాయి మంత్రి కేటీఆర్‌కు లేదన్నారు. అనంతరం నారాయణపూర్ మడేలేశ్వరస్వామి, వెంకటాపూర్‌లోని సాయిబాబా ఆలయాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. సమావేశంలో పార్టీ మండలాధ్యక్షుడు దొమ్మాటి నర్సయ్య, నాయకులు గౌస్, శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.

డేంజర్ జంక్షన్

- ప్రమాదకరంగా రగుడు కూడలి
- తికమక పడుతున్న వాహనదారులు
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- ప్రమాదాల బారిన పడుతున్న వైనం

సిరిసిల్లఅర్బన్: జంక్షన్ అనగానే ఒక పద్ధతిగా ఎటువైపు వారు అటు వెళ్లేందుకు వీలుగా సువిశాలమైన రోడ్డు కలిగి ఉండి. ప్రమాదాలు నివారించేందుకు ప్రమాద హెచ్చరిక బోర్డులతో ఉండాలి. కానీ జిల్లా కేంద్రంలోని అతిపెద్దదైన రగుడు జంక్షన్ దీనికి భిన్నంగా ఉంది. సిరిసిల్ల-కరీంనగర్, సిరిసిల్ల మొదటి, రెండవ బైపాస్ రోడ్డు, దీంతో పాటు కలెక్టరేట్‌కి వెళ్లే రోడ్డు ఈ కూడలిని కలిపి ఉంటాయి. ఇక్కడ ఎలాంటి సూచిక బోర్డులు, సైన్ బోర్డులు, హెచ్చరిక బోర్డులు, రేడియం స్టిక్కర్లు కనబడవు. దీంతో వాహనదారులు మితిమీరిన వేగంతో ఇష్టానుసారంగా రోడ్లపై అడ్డదిడ్డంగా క్రాస్ చేస్తున్న సమయంలో వాహనాదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. జంక్షన్ అభివృద్ధి చేసి, ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.



రగుడు ప్రధాన కూడలి

ఆగమవుతున్న వాహనదారులు

ఈ కూడలి పలు రహదారులను కలిపి గజిబిజిగా ఉండడంతో వాహనదారులు ఆగమవుతున్నారు. దగ్గరకి వచ్చే వరకు ఏ దారి ఎటుపోతుందో తెలియని పరిస్థితి నెలకొంది. రెండు వైపులకు వెళ్లే వాహనాలను వేరు చేసేలా డివైడర్లను సైతం ఏర్పాటు చేయలేదు. దీంతో వాహనాలను ఎటు వైపు నుంచి ఎటు తిప్పుతున్నారో తెలియక మిగతా వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని భయపడుతున్నారు. రోడ్డు మొత్తం ఖాళీగా వదిలివేయడంతో కొత్తగా వచ్చే వాహనాదారులు తికమకపడి ప్రమాదాలకు గురవుతున్నారు. జంక్షన్ వద్ద ప్రమాద నివారణ చర్యలు చేపట్టాల్సిన అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు.

ప్రమాద నివారణ చర్యలేవి?

ఈ జంక్షన్ ప్రమాదాలకు కేరాఫ్ అడ్రస్‌గా మారుతుంది. గతంలో ఇక్కడ ప్రమాదాలు సంభవించి గాయాలపాలైన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయిన అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అంతేగాక ఇక్కడ కనీసం ప్రమాద హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో వాహనదారులు ఇష్టానుసారంగా ప్రయాణాలు కొనసాగిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదాలకు కారణమని వాహనదారులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా రగుడు కూడలి వద్ద సిగ్నల్స్, స్పీడ్ బ్రేకర్స్, తదితర ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

అధికారులు పట్టించుకోవడం లేదు



ఈ కూడలి వద్ద ప్రమాదాల నివారణకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో వాహనదారులు ఇష్టానుసారంగా వెళ్తున్నారు. గతంలో పలు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు.

– వంగ మల్లేశం, రగుడు

సిగ్నల్స్ ఏర్పాటు చేయాలి



వాహనదారులు ఇష్టానుసారంగా నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అధికారులు స్పందించాలి. స్పీడ్ బ్రేకర్స్, జీబ్రా లైనింగ్, సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలి.

– ఎరవెల్లి నాగరాజు, కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి

ప్రమాద నివారణ చర్యలు చేపడుతాం

వావానాల రద్దీ దృష్ట్యా రగుడు చౌరస్తాలో ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నాం. అలాగే జంక్షన్ అభివృద్ధి పనులను త్వరలో ప్రారంభిస్తాం. అప్పటి వరకు తాత్కాలికంగా ప్రమాద నివారణకు చర్యలు చేపడుతాం. త్వరలోనే పనులు పూర్తి చేస్తాం.

– కిరణ్, ఈఈ, ఆర్అండ్‌బీ, సిరిసిల్ల

హనుమాన్ శోభాయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్‌తో ఆది శ్రీనివాస్, ఉత్సవ కమిటీ సభ్యులు

వేములవాడ: హనుమాన్ జయంతి సందర్భంగా శుక్రవారం నిర్వహిస్తున్న హనుమాన్ శోభయాత్ర పోస్టర్‌ను డీసీసీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉత్సవాలు నిర్వహించాలని అన్నారు. పజలంతా సుఖశాంతులతో ఉండి, పాడి పంటలు బాగుండాలని మొక్కుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాగారం వెంకటస్వామి, పొద్దుపొడుపు లింగారెడ్డి, అంచె రాంరెడ్డి, కనికరపు రాకేశ్, హిందు ఉత్సవ కమిటీ సభ్యులు మొట్టల మహేశ్, మోటూరి మధు, బోనాల శివ, గడప కిషోర్‌రావు, గోపి, నాని, హరీశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం



విరాళం అందజేస్తున్న దంపతులు

కోనరావుపేట: మండలంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ నిర్మాణానికి పల్లం భూమయ్య-లక్ష్మి దంపతులు రూ.62 వేలు అందజేశారు. గ్రామంలో సర్పంచ్ మంతెన సంతోష్ ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని పునర్నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వడ్నాల రవీందర్, కోశాధికారి కదిరె మల్లేశం, వీడీసీ చైర్మన్ మంతెన మల్లేశం పాల్గొన్నారు.

వీవోఏల సమ్మెకు మద్దతు



సంఘీభావం తెలుపుతున్న ప్రతాప రామకృష్ణ

వేములవాడరూరల్: వేములవాడ మండల వీవోఏలు ఐకేపీ సిబ్బంది చేపడుతున్న నిరసనకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి వారి డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. వారికి బీజేపీ తరుపున పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు జక్కుల తిరుపతి, రేగుల మల్లికార్జున్, రూరల్ బీజేపీ నాయకులు కిషన్, కిషోర్, గొల్లపల్లి వెంకటేశ్, గుడిసె రమేశ్ పాల్గొన్నారు.



కోనరావుపేటలో సమ్మె చేస్తున్న వీవోఏలు

కోనరావుపేట/బోయినపల్లి: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వీవోఏలు చేస్తున్న సమ్మె రెండో రోజుకు చేరింది. వీవోఏల వేతనాలను నేరుగా వారి ఖాతాల్లో జమ చేయాలన్నారు. అలాగే వీవోఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, ఉద్యోగ భద్రత కల్పించాలని, గౌరవ వేతనం రూ.26 వేలు అందించి, రూ.10 లక్షల బీమా సదుపాయాన్ని కల్పించాలని డిమాండ్ చేశారు. వీవోఏలు మమత, భాగ్య, జ్యోత్స్న, కవిత, వసంత పాల్గొన్నారు. బోయినపల్లిలో సమ్మెకు బీఎస్పీ నియోజకవర్గ నాయకులు మాంకాళి తిరుపతి మద్దతు తెలిపారు.

రైతు గోడు వినిపించుకోరా.?



రైతు పొలంలో విరిగి పడ్డ విద్యుత్ స్తంభం

చందుర్తి: ఈదురు గాలులకు 20 రోజుల క్రితం విద్యుత్ స్తంభం నేల కొరిగింది. అప్పటి నుంచి మరమ్మతులు చేయాలని మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని ఓ రైతు ఆవేదనను వ్యక్తం చేస్తున్నాడు. చందుర్తి మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన గాలిపెల్లి రాజయ్య అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో విద్యుత్ స్తంభం ఈదురుగాలికి విరిగి కిందపడింది. దీంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయి, పశువులకు నీరు పట్టేందుకు ఇబ్బందిగా ఉందన్నారు. స్తంభాన్ని వేయించాలని సెస్ అధికారుల చుట్టూ తిరుగుతున్న పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మరో పది రోజులు గడిస్తే రోహిణి కార్తె ప్రవేశిస్తే విద్యుత్ స్తంభం తరలించేందుకు వాహనం పొలం వద్దకు వెళ్లకుండా ఉంటుందని రైతు రాజయ్య ఆవేదనను వ్యక్తం చేశారు.

పంచాయతీ వరండాలో ఆధార్ కేంద్రం

- కనీస వసతులు లేక ఇబ్బందులు
- పట్టించుకోని అధికారులు
- ఎప్పుడూ ఏదో ఒక ఇబ్బంది
- గ్రామసభలు జరిగితే నిలిచిపోయే ఆధార్ కేంద్రం



వరండాలో నిర్వహిస్తున్న ఆధార్ నమోదు కేంద్రం వద్ద ప్రజలు

ముస్తాబాద్: మండల కేంద్రంలోని ఆధార్ నమోదు కేంద్రం గ్రామ పంచాయతీ వరండాలో నిర్వహిస్తున్నారు. మండలంలోని 22 గ్రామాల ప్రజలకు ఏకైక ఆధార్ నమోదు కేంద్రం. మెరుగైన వసతులున్న ప్రభుత్వ భవనాలు ఎన్ని ఉన్నా అసౌకర్యాల మధ్య పంచాయతీ వరండాలో ఏర్పాటు చేయడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు.

జీపీఆర్ఎస్ లొకేషన్‌తో సమస్య

పంచాయతీ కార్యాలయంలో మూడేళ్ల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా గదిని కేటాయిస్తామనడంతో ఆధార్ మార్కెటింగ్ అధికారులు పంచాయతీ కార్యాలయాన్ని జీపీఆర్ఎస్ లొకేషన్‌ను కేటాయించారు. ఏడాది వరకు కేంద్రం నిర్వహణ బాగానే సాగింది. పంచాయతీ కార్యాలయానికి నిత్యం పలు సమస్యలపై ఎంతోమంది రావడం, ఆధార్ నమోదు కేంద్రానికి వచ్చే వారితో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. దీంతో ఆధార్ నమోదును ఆరుబయట నిర్వహించుకోవాలని పంచాయతీ అధికారులు కోరారు. అప్పటి నుంచి ఆధార్ కిట్, కంప్యూటర్‌తో నిర్వాహకులు వరండాలోనే కేంద్రాన్ని నిర్వహిస్తున్నారు. అయితే నిత్యం కంప్యూటర్, కిట్‌ను తరలించడం, సాయంత్రం కాగానే లోపల పెట్టడం పెద్ద సమస్యగా మారింది. అలాగే నమోదుకు వచ్చే వారికి ఇబ్బందులు కలుగుతునాయి. ప్రస్తుతం మండుతున్న ఎండలతో ఉక్కపోత మధ్య నిర్వహిస్తున్నారు. సాయంత్రం వేళల్లో ఎండ రావడంతో పిల్లలు, మహిళలు ఇక్కట్ల పాలవుతున్నారు. ఈ కేంద్రంలో తాగునీటికి ఇబ్బందే ఉంది. మూత్రశాలలు, మరుగుదొడ్లు లేవు. అయితే కేంద్రాన్ని మరోచోటికి మార్చాలని ప్రజాప్రతినిధులు ప్రయత్నించినా, జీపీఆర్ఎస్ లోకేషన్ పంచాయతీ కార్యాయానికి ఉండడంతో వేరే ప్రదేశానికి తరలించడం సాంకేతికంగా కుదరదు. కలెక్టర్ మాత్రమే ఆధార్ నమోదు కేంద్రం జీపీఆర్ఎస్ లోకేషన్ మార్చేందుకు వీలుంటుంది. ఈ సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తే తప్ప, నమోదు కేంద్రం బాధలు తప్పవు.

సమావేశాల రోజు సెలవు

పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏదైనా కార్యక్రమున్నా ఆ రోజు సెలవు ఇస్తున్నారు. ఈ విషయం తెలియని ఇతర గ్రామస్తులు. కేంద్రానికి వచ్చి నిరాశతో వెనుదిరిగిన సందర్భాలున్నాయి. జీపీఆర్ఎస్ లొకేషన్‌ను మండల పరిషత్ లేదా తహసీల్దార్ కార్యాలయాలకు తరలించాలని సూచిస్తున్నారు. లక్ష మంది జనాభాకు నిత్యం అవసరమయ్యే ఈ ఆధార్ నమోదు కేంద్రం విషయంలో కలెక్టర్ స్పందించాల్సిన అవసరం ఉంది.

సౌకర్యాలు కల్పించాలి



జీపీ భవనం వరండాలో ఆధార్ కేంద్రం ఉండడంతో ఎండా, వానలకు ఎంతో ఇబ్బంది పడుతున్నారు. పిల్లలు, వృద్ధులు నీటి కోసం అవస్థలు పడుతున్నారు.

– దొక్క శేఖర్, ముస్తాబాద్

ఇబ్బంది పడుతున్నం



సమస్యను అధికారులకు తెలిపాం. జీపీఆర్ఎస్ మార్చే వరకు ఆగాల్సి వుందంటున్నారు. మండల, రెవెన్యూ కార్యాలయాల్లో గదులు ఉన్నాయని కూడా చెప్పాం.

– యాదగిరి, నిర్వాహకుడు

సాంకేతిక సమస్య ఉంది

సాంకేతిక సమస్య వల్లె మరోచోటికి కేంద్రాన్ని తరలించలేక పోతున్నాం. సౌకర్యాలు కల్పిస్తామని చెప్పడం వల్లె ఇక్కడ కేంద్రాన్ని ఏర్పాటు చేశాం. ఇప్పుడు వరండాలో నిర్వహిస్తున్నారు. జీపీఆర్ఎస్ లోకేషన్ కలెక్టర్ మార్చగలరు. ఉన్నతాధికారులకు నివేదిస్తాం.

– మహేశ్, ఆధార్ డీఎం

సంక్షిప్త వార్తలు

జేపీఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలి

సిరిసిల్లటౌన్: జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి వారి సమస్యలను పరిష్కరించాలని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షుడు పులి లక్ష్మీపతి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జూనియర్ పంచాయితీల చేపడుతున్న సమ్మెకు ఆయన మద్దతు తెలిపారు. కార్యదర్శి బియ్యంకార్ శ్రీనివాస్, జిల్లా కార్యవర్గసభ్యుడు వెంకటేశం, తదితరులు పాల్గొన్నారు.

విధుల్లో చేరిన పంచాయతీ కార్యదర్శి

ఇల్లంతకుంట: మండలంలోని దాచారం (ఓపీఎస్) పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ గురువారం సాయంత్రం విధుల్లో చేరినట్లు ఎంపీడీవో మీర్జా తెలిపారు. మిగతా 18 మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులతో పాటు, మరో ముగ్గురు ఓపీఎస్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె కొనసాగిస్తున్నారు.

వేములవాడ మాజీ ఉపసర్పంచ్ మృతి

వేములవాడ: వేములవాడ మాజీ ఉపసర్పంచ్ అయిల్నేని లక్ష్మి గురువారం సాయంత్రం మృతిచెందారు. ఆమె ఇద్దరు కుమారులు న్యాయవాదులు కృష్ణారావు, కిషోర్‌రావుకు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పెంట రాజు, ప్రధాన కార్యదర్శి నక్క దివాకర్, సీనియర్ అడ్వకేట్లు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల్‌గౌడ్, న్యాయవాదులు సంతాపం వ్యక్తం చేశారు.

పెట్రోల్ బంకుల తనిఖీ

వీర్నపల్లి: మండల కేంద్రంలోని మూడు పెట్రోల్ బంక్‌లను తహసీల్దార్ తఫాజుల్ హుస్సేన్, ఎంపీడీవో నరేశ్ కుమార్, ఎస్సై నవత గురువారం తనిఖీ చేశారు. ఫైర్ సిలిండర్స్, పెట్రోల్ నాణ్యత, నీటి సౌకర్యం, వాష్‌రూమ్‌లను పరిశీలించారు. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు.

కంటి వెలుగు ప్రారంభం

వేములవాడ: పట్టణంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన కంటివెలుగు కార్యక్రమాన్ని కౌన్సిలర్ కృష్ణవేణి గురువారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరు తమ ఆధార్‌కార్డులో సెంటర్‌కు చేరుకోవాలన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

గంభీరావుపేట: ఈ నెల 14న కరీంనగర్‌లో నిర్వహించనున్న హిందూ ఏక్తా యాత్రకు సంబంధించిన ప్రచార పోస్టర్‌ను, ఫ్లెక్సీను బీజేపీ నాయకులు మండల కేంద్రంలో గురువారం విడుదల చేశారు. యాత్రకు పెద్ద సంఖ్యలో హిందువులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డబోయిన గోపి, మండల శాఖ అధ్యక్షుడు గంట అశోక్, నాయకులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ముస్తాబాద్: మండలం బందనకల్ గ్రామంలో ఎనగందుల సునిత-నర్సింలు దంపతుల కూతురు విజయలక్ష్మి వివాహానికి చీకోడు గ్రామానికి చెందిన గూడ అశోక్‌రెడ్డి రూ.10 వేల ఆర్థికసాయం చేశారు.

పరామర్శ

బోయినపల్లి: జమ్మూ కశ్మీర్‌లో జరిగిన హెలికాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన మండలంలోని మల్కాపూర్ గ్రామానికి చెందిన పబ్బాల అనీల్ జవాన్ కుటుంబాన్ని గురువారం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగు మనోహర్‌రెడ్డి పరామర్శించారు.

అన్నదానం

తంగళ్లపల్లి: పెద్ద హనుమాన్ జయంతి ఉత్సవాలను పురస్కరించుకుని మండలంలోని బస్వాపూర్ హనుమాన్ ఆలయంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

సమాచారం

నేడు మండల సర్వసభ్య సమావేశం

ముస్తాబాద్: ముస్తాబాద్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రమాదేవి తెలిపారు. ప్రజాప్రతినిధులు, అన్నిశాఖల అధికారులు ఉదయం 11 గంటలకు హాజరుకావాలని కోరారు.

నియామకం

తంగళ్లపల్లి ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గం

తంగళ్లపల్లి: గ్రామ ట్రాక్టర్ యూనియన్ కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా బొల్లి రామ్మోహన్, అధ్యక్షుడిగా ఆసాని శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా ఆలకుంట దుర్గయ్య, ప్రధాన కార్యదర్శిగా గుంజె అంజి, కోశాధికారిగా గరిపెల్లి వెంకన్న, గౌరవ సలహాదారులుగా ఆసాని సంజీవ రెడ్డి, అక్కపెల్లి గంగా రెడ్డి, నల్వాల పూర్ణచందర్, వెంకట రమణారెడ్డి, జంగంపల్లి శేఖర్, కార్యవర్గసభ్యులుగా మంజల శ్రీను, పసుపుల బాలకృష్ణ, దేరంగుల రాజు, సూర దేవయ్య, లేగల యాదగిరి, జుట్టు సురేష్, గంగ ప్రవీణ్, మీస ప్రేమ్‌సాగర్, పసుపుల కురువయ్య, ఒల్లెపు వెంకటేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

సిద్ధార్థ విద్యార్థులకు మంత్రి గంగుల అభినందన



మెరిట్ విద్యార్థులతో మంత్రి గంగుల కమలాకర్

సిరిసిల్లటౌన్: పదిలో 10 జీపీఏ సాధించిన స్థానిక సిద్ధార్థ ఇంగ్లిష్ మీడియం పాఠశాలకు చెందిన తొమ్మిది మంది విద్యార్థులను మంత్రి గంగుల కమలాకర్ గురువారం అభినందించారు. సిద్ధార్థ పాఠశాల ప్రిన్సిపాల్ నాగుల సంతోష్‌గౌడ్ ఉన్నారు.

విద్యార్థినికి ఎమ్మెల్యే సన్మానం

ఇల్లంతకుంట: పదిలో 10 జీపీఏ సాధించిన స్థానిక కేరళ మోడల్ స్కూల్ విద్యార్థిని ఎగుర్ల నందినిని మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ గురువారం శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ సిద్ధం వేణు, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పల్లె నర్సింహరెడ్డి, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్యయాదవ్, ప్రిన్సిపాల్ కృష్ణకుమార్, నాయకులు తూటి పర్శరాం పాల్గొన్నారు.

ఎల్లారెడ్డిపేటలో..

ఎల్లారెడ్డిపేట: పది జీపీఏలు సాధించిన స్థానిక జెడ్పీహెచ్ఎస్ విద్యార్థులు నేవూరి హారిక, మహమ్మద్ రియాన్‌లను గురువారం గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నేవూరి వెంకటరెడ్డి సన్మానించారు.

ఇంటర్ స్టేట్ ర్యాంకర్‌కు..

ముస్తాబాద్: ఇంటర్ ఎంపీసీ సెకండియర్‌లో రాష్ట్ర ర్యాంక్ సాధించిన నవీనను గ్రామస్తులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ అంజిరెడ్డి, సర్పంచ్ సుజాత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడపరాదు

వేములవాడఅర్బన్: మద్యం సేవించి వాహనాలు నడుపరాదని వేములవాడ టౌన్ సీఐ వెంకటేశ్ అన్నారు. వేములవాడ మండలం చీర్లవంచ గ్రామంలో ×పోలీస్ మీ కోసం₹ అనే కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులకు గురువారం రాత్రి అవగహన కల్పించారు. సైబర్ నేరాలు, మూఢనమ్మకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగు సత్తెమ్మ రాములు, ఎంపీటీసీ వనపర్తి దేవరాజు, ఉపసర్పంచ్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

వీర్నపల్లి: మండలంలోని బాబాయి చెరువు తండాలో ఉపాధి హామీ కూలీలకు ఎస్ఐ నవత గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ ద్వారా లావాదేవీలు నడిపేవారు కొత్త వ్యక్తుల మాటలను నమ్మరాదని, తెలియని మెసేజ్‌లపై క్లిక్ చేయరాదని తెలిపారు. మహిళలు ఫోన్ చేసి వారి మాయమాటలతో మగవారిని నమ్మించి మోసం చేస్తున్నారు. అలాంటి ఫోన్‌లకు మగవారు స్పందించొద్దు అన్నారు. ఒకవేళ అనుకోకుండా సైబర్ నేరగాళ్ల బారిన పడి డబ్బులు పోగొట్టుకుంటే, తక్షణమే 100కు డయల్ చేసి డబ్బులు పోగొట్టుకున్న విషయం ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.